RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ సంపుటి : 3, సంచిక : 301 | గురువారం నవంబర్ 06, 2025 | పేజీలు : 6 వెల : రూ.3-00



వరుస చోరీలు చేసిన నిందితుడి అరెస్ట్

5లో..

# గిరి 'జన' కల్యాణ కాంతులు

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ చొరవ
- 70 ఏండ్ల తర్వాత గిరిజన 'గూడెం'లో వెలుగులు
- గిరి శిఖర గ్రామానికి సుమారు 9.6 కి.మీ. మేర 217 విద్యుత్ స్తంభాలు
- ప్రతీ ఇంటికీ 5 బల్బులు, ఒక ఫ్యాన్ ఏర్పాటు..ఐదు నెలల్లోనే సమస్యల పరిష్కారం



**వేద న్యూస్, డెస్క్:**

ఏడు దశాబ్దాల తర్వాత కూడా విద్యుత్ సౌకర్యం అందని గిరిజన గ్రామమైన గూడెం చివరకు వెలుగులు చూసింది. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ పర్వత గ్రామంలో బుధవారం నుంచి విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. కార్తీక పౌర్ణమి వెలుగులతో పాటు గూడెం ఇళ్లలో మొదటిసారిగా విద్యుత్ కాంతులు ప్రసరించడంతో గ్రామం ఆనందంతో నిండిపోయింది. అడవుల మధ్య, పర్వత ప్రాంతంలో ఉన్న ఈ గ్రామం వరకు అడుగుపెట్టడమే కష్టతరమైన పరిస్థితి. విద్యుత్, రహదారి, తాగునీరు వంటి కనీస వసతులు లేకపోవడంతో గిరిజనులు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట అడవి జంతువుల భయంతో వెలుతురు లేక చీకట్లో గడపాల్సిన దుస్థితిని గ్రామస్తులు పవన్ కళ్యాణ్ దృష్టికి ఐదు నెలల క్రితం తీసుకువచ్చారు. సమస్యను అర్థం చేసుకున్న ఆయన, గిరిజనుల కోసం వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి సూచనలపై, రాష్ట్ర విద్యుత్ శాఖ, ఏపీ జెన్కో అధికారులతో సమన్వయం చేసి నాన్-పీవీటీజీ ప్రాజెక్ట్ నిధుల ద్వారా గూడెం విద్యుదీకరణకు ఆమోదం పొందారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర నిధులతో పని పూర్తి చేయబడింది.

**- పవర్ సోలార్ సిస్టం కూడా**

గ్రామంలో మొత్తం 17 కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి 9.6 కిలోమీటర్ల దూరం మేరకు 217 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. సుమారు రూ. 80 లక్షల వ్యయంతో పూర్తి చేసిన ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా విద్యుత్‌తో పాటు ప్రతి ఇంటికి 5 బల్బులు, 1 ఫ్యాన్ అందించారు. ప్రత్యామ్నాయ పవర్ సోలార్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక



ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానించారు. గూడెం ప్రజలు తమ ఇళ్లలో వెలుగులు వెలిగిన మొదటి రాత్రిని పండుగలా జరుపుకున్నారు. "విద్యుత్ వచ్చిన రోజు మా జీవితంలో దీపావళిలా అనిపించింది" అని గ్రామస్తులు తెలిపారు.

## లౌకిక విలువలను కాపాడే శక్తి కాంగ్రెస్‌దే

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యూసుఫ్‌గూడలో మైనారిటీ సమాజాన్ని ఉద్దేశించి ప్రచార సభలో మాట్లాడారు. కాంగ్రెస్ మాత్రమే దేశంలో లౌకిక భావజాలాన్ని కాపాడటంతో పాటు, బీజేపీని జాతీయ స్థాయిలో ఎదుర్కోగల శక్తి కలిగిన పార్టీగా నిలుస్తుందని ఆయన అన్నారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు మైనారిటీ ఓటు కీలకమని పిలుపునిచ్చారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మైనారిటీల నిజమైన సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, అకడమిక్ అవకాశాల విస్తరణ ద్వారా మైనారిటీ యువతకు భవిష్యత్తు నిర్మించే దిశగా ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దేశంలోనే అత్యధిక మైనారిటీ సంక్షేమ బడ్జెట్‌ను తెలంగాణ కేటాయించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమని పేర్కొన్నారు. మైనారిటీ విద్యాసంస్థల్లో 2,200 ఇంజినీరింగ్ సీట్లు మంజూరుతో పాటు, ఒక లా కాలేజీ మరియు ఒక ఫార్మసీ కళాశాలకు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. అలాగే ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లను కొనసాగించేందుకు



కాంగ్రెస్ సుప్రీంకోర్టులో బలంగా వాదిస్తున్నట్లు చెప్పారు. న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని, తెలంగాణలో మైనారిటీల భవిష్యత్తు మరింత బలపడాలంటే కాంగ్రెస్ విజయం అవసరమని మంత్రి అన్నారు.




## తెలంగాణ ప్రతిష్ఠను చాటిన మంత్రి సీతక్క

**వేద న్యూస్, డెస్క్:**

నెదర్లాండ్స్‌లో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రసంగం అంతర్జాతీయ వేదికను అలరించింది. "ప్రతికూలతలనుంచి మహిళా సాధికారత దిశగా" అనే అంశంపై ఆమె చేసిన సమర్థవంతమైన ప్రసంగం ప్రపంచ నాయకులను ఆకట్టుకుంది. సభలో పలువురు ప్రతినిధులు నిలబడి చప్పట్లు కొడుతూ ఆమెను అభినందించారు. సమ్మిట్ వేదికపై సీతక్క తన జీవన ప్రయాణాన్ని హృదయానికి హత్తుకునేలా




## కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన క్రైస్తవ సంఘాలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. కమ్యూనిటీలో ఉన్న ఇబ్బందులను శాసన, పరిపాలనా స్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రేవంత్ వారికి హామీ ఇచ్చారు. ఆత్మవిశ్వాసంతో కూడిన ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగింది. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించినందుకు సంఘాల నాయకులకు రేవంత్

## రాహుల్ రిగ్గింగ్ ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల కమిషన్

**వేద న్యూస్, డెస్క్ :**

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల రిగ్గింగ్ జరిగిందన్న కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) ఖండించింది. ఓటర్ల జాబితా విషయంలో ఎలాంటి అధికారిక అభ్యంతరాలు, అప్పీలు తమ వద్దకు రాలేదని ఈసీ వర్గాలు స్పష్టం చేసినట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. ఈసీ వర్గాలు పేర్కొన్న వివరాల ప్రకారం, ఓటర్ లిస్ట్ సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా లోపాలను సూచించే అవకాశం ఉంటుంది. అయితే హర్యానా కేసులో కాంగ్రెస్ ఏజెంట్లు ఎలాంటి అభ్యంతరాలు నమోదు చేయలేదని ఈసీ పేర్కొంది. ఫేక్ ఓటర్ల అంశాన్ని ముందుగానే లేవనెత్తాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సవరణ దశలో స్పందిం చకపోవడం ఎలా అని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ




బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, హర్యానాలో ఎన్నికల కమిషన్ -బీజేపీ కలిసి కుట్రపూరితంగా వ్యవహరించారని, రాష్ట్రంలో సుమారు 2.5 మిలియన్ల ఓట్లు చోరీ అయ్యాయని ఆరోపించారు. ఇందులో 5.21 లక్షల నకిలీ ఓట్లు, 93,174 చెల్లని ఓటర్లు, 19.26 లక్షల బల్క్ ఓటర్లు ఉన్నారని రాహుల్ పేర్కొన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్ రెండింటికీ చెందిన వేలాది మంది వీరిలో బీజేపీతో సంబంధం ఉన్నవారూ ఉన్నారని ఆరోపించారు. రాహుల్ ఆరోపణలతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కిన నేపథ్యంలో, ఈసీ స్పందన చర్చనీయాంశమైంది.



## సన్న బియ్యం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారం వేగం పెంచింది. యూసుఫ్‌గూడా డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్‌లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచార కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ ఆంజనేయులు యాదవ్ నివాసంలో సన్న బియ్యం లబ్ధిదారుల కుటుంబంతో భోజనం చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వమే అందిస్తున్న సన్న బియ్యం పథకం పేద కుటుంబాలకు ఆశ్రయంగా మారిందని పేర్కొన్నారు. ప్రజల ఇళ్లలో భోజనం చేయడం ద్వారా వారి సమస్యలు, అవసరాలు, ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల పక్షంలో నిలబడి సంక్షేమ పథకాల్ని మరింత బలోపేతం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీహార్‌లో మార్పుకు మద్దతు ఇవ్వాలి



### - మంత్రి పొంగులేటి పిలుపు

**వేద న్యూస్, డెస్క్:**

బీహార్ అభివృద్ధి అడ్డంకులకు కారణం రెండు దశాబ్దాల ఎన్డీయే పాలనలో కొనసాగిన అవినీతి, అవకాశవాద రాజకీయాలేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. పశ్చిమ చంపారన్ జిల్లా చనపటియా నియోజకవర్గంలో జరిగిన ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ, రాష్ట్ర ఇన్‌చార్జ్ కృష్ణన్ అల్వర్, అభ్యర్థి అభిషేక్ రంజన్ పాల్గొన్నారు.

ఎన్డీయే భారీ హామీలతో ప్రజలను మోసగిస్తోందని అన్నారు. "ఒక కోటి ఉద్యోగాలు, ఒక కోటి మహిళలకు ఆర్థిక స్వావలంబన" వంటి వాగ్దానాలు చేస్తూ పదేపదే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. "20 ఏళ్లలో యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? మహిళల జీవితాల్లో నిజమైన మార్పు ఎంత తీసుకువచ్చారు?" అని ప్రశ్నించారు. ప్రజలు అవకాశం ఇస్తే బీహార్‌లో తెలంగాణ మాదిరి ప్రజల పాలన తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. తెలంగాణలో రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500లో గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చినట్లు గుర్తుచేశారు. బీహార్‌లో కూడా అభివృద్ధి-సంక్షేమాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చే పాలన అమలు చేస్తామని తెలిపారు. గెలిస్తే తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఎన్డీయే ఇప్పటివరకు తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేకపోవడం వారి బలహీనతను చూపుతున్నదని వ్యాఖ్యానించారు. బీహార్ ప్రజలు ఈసారి తెలివిగా నిర్ణయం తీసుకుని మార్పుకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం



4లో..

# నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ



**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి పట్టణానికి చెందిన నిరుపేద వృద్ధుడు ఏలుగు లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల తరపున 50కిలోల రైస్ బ్యాగ్ ను అందజేశారు. ఈ సందర్భంగా మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిట్ట కుమార్, రామడుగు స్వామి, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల పోరాటాల స్ఫూర్తితో ఉద్యమిద్దాం



**వేద న్యూస్, రుద్రూర్ :**

నవంబర్ 1 నుంచి 7 వరకు అమరవీరుల సంస్కరణ సభలు జరపాలని పార్టీ పిలుపు మేరకు రుద్రూర్ మండలంలోని రాణం పల్లి గ్రామంలో బుధ వారం సి. పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు బుజ్జి స్వామి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి మందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సభలో బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ.. భారత దేశంలో వర్గ పీడన, దోపిడీ, కుల వ్యవస్థ, మతాలు, మూడ నమ్మకాలు, సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన, మెండైన ప్రజాస్వామిక సమాజం రావాలని సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారి యావత్ జీవితాన్నే అర్పించారని వారి పోరాటాలను, త్యాగాలను స్మరించుకుని వారికి ఘనమైన నివాళులు అర్పించి, వారి ఆశయ సాధనకై ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈ.అశోక్, డి.నాగేష్, మీరా, బి.రవి, టి.లాలయ్య, బి.శ్రీనివాస్, డి.సాయిలు, కే.శ్రీనివాస్, గైని. ప్రభాకర్, అంగిర్గా సాయప్రావు, కే భూపేందర్, టి. శ్రీనివాస్, లలిత, గోదావరి, అనసూయ, లత, కిష్టవ్వ, దుర్గా, జాహిద, సురేఖ, కౌసర్, సావిత్రి, ఎం.కల్పన, కే.సౌజన్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి సన్మానం



**వేద న్యూస్, రుద్రూర్:**

హైదారాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని బాన్సువాడ బ్లాక్ (బి)కాంగ్రెస్ అధ్యక్షులు, రుద్రూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, కార్యకర్తలు షైక్ గౌస్, పార్వతి ప్రవీణ్, కర్కా సాయి లక్ష్మణ్, గాండ్ల శ్రీనివాస్, ఫరఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



**వేద న్యూస్, టేక్మాల్ :**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ పరిధిలోని బొడ్మాట్ పల్లి-బర్దిపూర్ వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్డు వేయడం జరిగింది. అలాగే శాశ్వత బ్రిడ్జి పనులకి కూడా నిధులు మంజూరు చేసి గుండు వాగులో లో ఉన్న పొదలు,చెట్లు తీయాలని రైతులు కోరారు. మట్టి రోడ్డు ఇది తమ కల అని 40 ఏళ్లుగా వానాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని తమ కోరిక నెరవేర్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,మెదక్ జిల్లా కలెక్టర్ అధికారులకి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్ప రైతులు సంగమేశ్వర్ రెడ్డి, ఈశ్వరప్ప, అగమప్ప, కున్నదొడ్డి బాలరాజు, జి.వీరప్ప, నాగప్ప, ముద్దాపురం శ్రీశైలం, ముద్దాపురం వీరప్ప,గంగమొల్ల శంకరయ్య, కంకర శివశంకర్, కంకర చెన్నయ్య, భవాని వీరేశం, కంకర కుమార్, ప్రసాద్, రాజు, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.


# మండల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు,ఎం ఆర్ పిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానకొండూర్ ఎమ్మెల్యే డా" కవ్వంపల్లి సత్యనారాయణ నేటికీ మండల ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతి పెద్ద మండలం ఇల్లంతకుంట,కానీ అభివృద్ధి లో శూన్యం, స్వార్ధ రాజకీయ నాయకులకు ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేకపోవడం సిగ్గు చేటు, ఇల్లంతకుంట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతల మయం కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బస్ లో ప్రయాణంచేయడానికి ప్రజలు భయం దోళనకు గురవుతున్నారు. ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ నెల 9న మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు, మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు,రౌండ్ టేబుల్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్,బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, ఏనుగుల లింగన్న,ప్రజా సంఘాల నాయకులు సామ నర్సింహా రెడ్డి,రమేష్, తిరుపతి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ ఆత్మీయ పరామర్శ



**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో సీనియర్ నాయ కులు ఉద్యమ నాయకుడు ,తెరాస మాజీ మండల అధ్య క్షుడు బలిజ నరసింహారావును మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కలిసి ఆత్మీయంగా పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన టిఆర్ఎస్ నాయ కుడు రాజమహమ్మద్ భార్య ఫౌజియ లను ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరామర్శి ంచారు. కొన్ని రోజుల క్రితం రాజమహమ్మద్ అతని భార్య ఊరికి వెళ్తున్న క్రమంలో మాందారిపేట రంగనా యకులబోడు దగ్గర హఠాత్తుగా అడవి పంది బైక్ ను తాకడంతో ఇద్దరు కింద పడటంతో ఫౌజియాకు తీవ్ర గాయాలయ్యాయి. పక్కటెముకలు విరిగి తలకు రక్తస్రావం కావడంతో హుటాహుటిన హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వారిని పరామర్శించిన సందర్భంలో ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, బగ్గి రమేష్, పొడిశెట్టి గణేష్, నిమ్మల మహేందర్, దుంపల మహేందర్, పల్లెబోయిన సారయ్య , కరుణాకర్,అరికిళ్ల విజయ్, ప్రభాకర్ ,శంకర్, శ్రీనివాస్, అశోక్, తదితరులు ఉన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**వేద న్యూస్, రుద్రూర్ మండలం :**

రుద్రూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క శిబిరంలో 96 మంది రోగులకు కంటి పరీక్షలు మరియు దంత పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు లైన్స్ కంటి ఆసుపత్రి రాకాసిపేట్ వారిచే పరీక్షలు నిర్వహించారు. దంత పరీక్షలు డాక్టర్ ఇర్ఫాన్ అలీ దంత వైద్యులచే నిర్వహించారు. అవసరమైన రోగులకు కంటి చుక్కల మందులు దంత సమస్యలు ఉన్నవారికి పెప్సోడెంట్ టూత్ పేస్ట్ లు మౌత్ వాష్ లు నొప్పుల మాత్రలు ఇవ్వడమైనది. ఇందులో 12 మంది రోగులకు ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తము లైన్స్ కంటి ఆసుపత్రికి వారిని పంపించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ కెవి మోహన్ మాట్లాడుతూ నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది అని వైద్య శిబిరం నిర్వ హించుటకు పద్మశాలి సంగం కమ్యూనిటీ హాల్ ని అడిగిన వెంటనే సమ్మతం తెలిపిన సంగం అధ్యక్షులు గెంటిల సాయిలు కు మరియు సంగం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ గుండూరు ప్రశాంత్ గౌడ్, కోశాధికారి లయన్ ఇమ్రాన్ జిల్లా చైర్మన్ లయన్ శ్యామ్ సుందర్ పహడే, సీనియర్ సభ్యులు లయన్ ప్రవీణ్ కుమార్ కరంగుల, మెంబర్లు లయన్ పార్వతి ప్రశాంత్, లయన్ గాండ్ల మధు గ్రామ పెద్దలు మానింగ్ లింగం, క్యాంప్ ఇంచార్జ్ లయన్ హన్మంత్ రావు పద్మశాలి సభ్యులు హాస్పత్రి సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధులు నల్ల నర్సింహులు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

నిరంకుశ రాచరిక పాలన, ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం వీరోచితంగా పోరాడిన నల్ల నర్సింహులు చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించ తగినదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ కొత్త వాడ అమ రవీరుల స్తూపం వద్ద నల్ల నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రస ంగిస్తూ జనగామ తాలూకా కడివెండిలో నిరుపేద చేనేత కుటుంబంలో పుట్టిన నర్సింహులు విసునూరు రామచంద్రారెడ్డి దొరల దౌర్జన్యాలు సహించలేక కూలినాలీల కూడదీసి వారిని సంఘటితం చేసి సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దొరల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడన్నారు. అనేక సార్లు అరెస్టై చిత్రహింసల పాలైన ఉరిశిక్ష విధించిన మొక్కవోని ధైర్యంతో పోరాడి తెలంగాణ టైగర్ గా ప్రపంచ ప్రసిద్ధి గాంచాడన్నారు. ధైర్య సాహసాలతో ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా ఉంటుందని , ఆ స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రజలు రాజ్యాధికారంలో విద్యా ఉద్యోగ రంగాన్నింటిలో మేమెంతో మాకంతా నినాదంతో న్యాయమైన వాటా కోసంపోరాడాడమే వారికి నిజమైన నివాళులు కాగలవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, పిట్ట రాములు, ఆడేపు రవి, రాజేశం, శ్రీనివాస్, రమేష్, మండల శంకర్ ,దానం రాజయ్య, కూచన రవి, తాటిపాముల నర్సయ్య, గోనె బిక్షపతి, సామల బిక్షపతి,బస్వరాజు మల్లేశం, కలకోట యోగానందం, గుల్లేపల్లి రవీందర్, బుదారపు సదానందం, సందెల దామోదర్ ,పెండెం మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ‘మారుతీ’ నయా ఇతిహాస్

## – 4 లక్షల బుకింగ్‌లతో రికార్డు




**వేద న్యూస్, డెస్క్:**

దేశంలోనే అతిపెద్ద కార్ మేకర్.. మారుతీ సుజుకీ రోజురోజుకూ రికార్డులు బద్ధలు కొడుతూ వెళ్తోంది. ఇటీవల నవరాత్రి పండగ సీజన్‌లో నెల రోజుల వ్యవధిలోనే 4 లక్షల బుకింగ్స్‌తో చరిత్ర సృష్టించగా.. ఇప్పుడు మొత్తం 3 కోట్లకుపైగా కార్ల విక్రయాలు జరిపింది. ఇందులో ఆల్టో మోడల్.. అత్యధికంగా అమ్ముడైన కార్ల జాబితాలో ఉంది. కొద్ది రోజుల కిందట కేంద్రం జీఎస్టీ రేట్లను చిన్న కార్లపై 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దీంతో ఆయా కార్ల ధరలు భారీగా దిగొచ్చాయి. దీనికి తోడు.. పండగ సీజన్ నేపథ్యంలో.. ఎంట్రీ లెవెల్ మోడల్స్ ఎక్కువగా విక్రయించేందుకు వాటిపై అదనపు డిస్కౌంట్లు ప్రకటించాయి.జీఎస్టీ రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అప్పుడు చరిత్ర సృష్టించింది. నవరాత్రి సీజన్‌లో నెల వ్యవధిలోనే ఏకంగా 4 లక్షలకుపైగా బుకింగ్స్‌తో నం.1గా నిలిచింది. ఇంకా 2.50 లక్షలకుపైగా కార్లను విక్రయించింది. ఇప్పుడు మారుతీ సుజుకీ మరో చరిత్ర సృష్టించింది. 42 ఏళ్ల కిందట ప్రారంభమైన మారుతీ సుజుకీ.. దేశీయంగా రికార్డు స్థాయిలో 3 కోట్లకుపైగా కార్లను విక్రయించింది. ఇది సుజుకీ పట్ల విశ్వసనీయతను, మార్కెట్ లీడర్‌షిప్‌ను చాటిచెబుతోంది.3 కోట్ల కార్ల విక్రయాల్లో మారుతీ సుజుకీ.. అన్నింటికంటే ఎక్కువగా ఆల్టో మోడల్ కార్లు విక్రయించింది. దీని వాటానే ఏకంగా 47 లక్షలకుపైగా ఉంది. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ మోడల్ కార్లు.. 34 లక్షలకుపైగా అమ్ముడుబోయాయి. మారుతీ సుజుకీ స్విఫ్ట్ కార్లను 32 లక్షలకుపైగా యూనిట్లు విక్రయించింది. ఇంకా కంపెనీ బెస్ట్ కాంపాక్ట్ లుగా ఉన్న బ్రెజా, ఫ్రాంక్స్ వంటి మోడల్స్ కూడా టాప్– 10 బెస్ట్ సెల్లింగ్ మోడళ్లుగా ఉన్నాయి.ఈ కంపెనీ విషయానికి వస్తే.. 1983, డిసెంబర్ 14న ప్రారంభమైంది. మారుతీ 800 తొలి మోడల్. దశాబ్దాలుగా వినియోగదారుల ప్రాధాన్యత, అభిరుచికి అనుగుణంగా మారుతూ.. కంపెనీ 19 మోడళ్లలో 170కిపైగా వేరియంట్లను అందిస్తోంది.

# పోస్టాఫీస్‌లో చక్కటి స్కీమ్

## – పెద్ద నిధిగా చిన్న పొదుపు



**వేద న్యూస్, డెస్క్:**

ఈ మధ్య కాలంలో చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడి పెడుతున్నారు. ప్రభుత్వం హామీ, మంచి ఆదాయం రావడమే దీనికి ప్రధాన కారణమని చెప్పొచ్చు. పోస్టాఫీస్ సైతం ఎన్నో మంచి స్కీమ్స్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. మీరు కొద్దికొద్దిగా డబ్బు దాచుకొని, కొన్ని సంవత్సరాలలో ఆ డబ్బును పెద్ద మొత్తంగా మార్చాలనుకుంటే, పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం మీకు చాలా ఉపయోగపడుతుంది. ఎటువంటి ప్రమాదం లేకుండా స్థిర వడ్డీ రేట్లతో లక్షల రూపాయల విలువైన ఆర్ డీ పథకం ఎలా ఉంటుంది..? వడ్డీ కూడా మీ డబ్బుకు కలుస్తూ పోవడం వలన, మీ పొదుపు చాలా వేగంగా పెరుగుతుంది. ఈ పథకంలో వడ్డీపై వడ్డీ రావడం విశేషం.ఎంత పొందుతారు?: మీరు ప్రతి నెలా రూ.15,000 డిపాజిట్ చేస్తే.. 5 ఏళ్లలో మీరు మొత్తం రూ.9 లక్షలు జమ అవుతుంది. ప్రస్తుతం ఉన్న 6.7శాతం వడ్డీ రేటుతో, మీకు సుమారు రూ.1.7 లక్షల వడ్డీ వస్తుంది. మొత్తంగా, 5 సంవత్సరాల తర్వాత మీకు రూ.10.7 లక్షలు వస్తాయిఈ స్కీమ్ ఎందుకు బెస్ట్..?: పోస్ట్ ఆఫీస్ పథకానికి భారత ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. . రిస్క్ లేని పెట్టుబడిని కోరుకునే వారికి అనుకూలంగా ఉంటుంది.ఈ పథకంలో వడ్డీ రేటును ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తుంది. ప్రస్తుతం 6.7 వార్షిక వడ్డీ లభిస్తుంది. కాబట్టి 5 సంవత్సరాల తర్వాత మీకు ఎంత వస్తుందో మీకు ముందే తెలుస్తుంది. ఆర్‌డి పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. మీరు మీ సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి ఖాతాను తెరవవచ్చు.ప్రధానంగా ఈ పథకం పన్ను ఆదా ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మీరు మీ భవిష్యత్తు కోసం సురక్షితమైన, మంచి పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే, ఈ పోస్ట్ ఆఫీస్ ఆర్ డీ పథకం ఖచ్చితంగా మీకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. చిన్న పొదుపును ఇది ఒక పెద్ద నిధిగా మారుస్తుంది.

# కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన క్రైస్తవ సంఘాలు

కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని మైనారిటీ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ విధానమని రేవంత్ స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, భద్రత, ఆర్థిక బలోపేతం వంటి రంగాల్లో క్రైస్తవ మైనారిటీల కోసం కొత్త పథకాలను రూపుదిద్దుతున్నట్లు ఆయన తెలిపినట్లు తెలిసింది. ప్రజా సమస్యలు అధికారులకు చేరేలా ఒక ప్రత్యేక లియాజోన్ మెకానిజం ఏర్పాటు చేయాలనే అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు వర్గాలు సూచిస్తున్నాయి. క్రైస్తవ సంఘాల మద్దతుతో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పట్టు మరింత బలోపేతం అవుతుందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కమ్యూనిటీ ఓటు పాకేజీలో కీలక పాత్ర పోషించే ఈ మద్దతు, ఎన్నికలపై ప్రభావం చూపుతుందనే విశ్లేషణ వినిపిస్తోంది. కాంగ్రెస్ ప్రతినిధులు కమ్యూనిటీతో నేరుగా జరిపిన ఈ సంప్రదింపులు, మైనారిటీ ఓటు సమీకరణలో పార్టీకి ప్లస్‌గా మారవచ్చని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, గణేష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనారిటీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు అనీల్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ వెహికల్ ‘రైజ్’!

## – వాహన అమ్మకాల్లో పెరుగుదల



**వేద న్యూస్, డెస్క్:**

భారతదేశ వాణిజ్య వాహన రంగం అక్టోబర్‌లో ఊపందుకున్నది. ప్రభుత్వం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగవంతం కావడం, పండుగ సీజన్‌లో లాజిస్టిక్స్ డిమాండ్ పెరగడం ఈ వృద్ధికి దోహదపడింది. ఏసీఎంఐఐఎల్ నివేదిక ప్రకారం.. దాదాపు అన్ని ప్రధాన ఆటో కంపెనీల పనితీరు మారింది. ఇది సరుకు రవాణా కార్యకలాపాలు, దేశ ఆర్థిక వ్యవస్థ రెండూ బలమైన స్థితిలో ఉన్నాయని సూచిస్తుంది. టాటా మోటార్స్ అక్టోబర్‌లో మొత్తం వాణిజ్య వాహన అమ్మకాల్లో 9.5 శాతం పెరుగుదలను నమోదైనట్లుగా పేర్కొంది. వరుసగా నాలుగు త్రైమాసికాల తర్వాత వృద్ధిని నమోదు చేయడం ఇది వరుసగా రెండోసారి. భారీ, చిన్న వాణిజ్య వాహన విభాగాలు రెండూ సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేయగా, ప్యాసింజర్ క్యారియర్ వాహనాల అమ్మకాలు 12.3 శాతం పెరిగాయి. కంపెనీ ఎగుమతులు కూడా 56.2 శాతం నమోదుకావడం అంతర్జాతీయ మార్కెట్‌లో కంపెనీ ఉనికిని మరింత బలోపేతం చేశాయి.మహీంద్రా అండ్ మహీంద్రా అక్టోబర్‌లో మొత్తం వాణిజ్య వాహన అమ్మకాల్లో 14 శాతం పెరిగాయని పేర్కొంది. 2 టన్నుల నుంచి 3.5 టన్నుల బరువున్న తేలికపాటి వాణిజ్య వాహనం విభాగంలో బలమైన డిమాండ్ ఉండడంతో అమ్మకాలు పెరిగినట్లుగా చెప్పింది. నివేదిక ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పండుగలకు కాలానుగుణ డిమాండ్ కంపెనీ పనితీరును బలోపేతం చేశాయి. అయితే, మీడియం, హెవీ ట్రక్–బస్సు విభాగం 1.5 శాతం పడిపోయాయి. కార్గో, ప్యాసింజర్ విభాగాల్లో డిమాండ్ పెరగడంతో అక్టోబర్‌లో ఎస్ఎంఎల్ ఇసుజు 32.2 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది. అశోక్ లేలాండ్ అమ్మకాలు కూడా 16.4 శాతం పెరిగాయి.ఎంఅండ్‌హెచ్‌సీవీ విభాగం 15.5 శాతం, ఎల్‌సీవీ విభాగం 17.8 శాతం వృద్ధి చెందాయి. పండుగ డిమాండ్, రోడ్డు నిర్మాణ కార్యకలాపాలు పెరగడం, గత సంవత్సరం నుంచి బలహీనమైన బేస్ ఎఫెక్ట్ కంపెనీ వృద్ధిని పెంచాయి. ఎగుమతులు కూడా 21.2 శాతం పెరిగాయి. ఇక ఐషర్ మోటార్స్ వీఈసీవీ విభాగం అక్టోబర్‌లో 13.2 శాతం పెరిగాయి. ఇది గత సంవత్సరం తర్వాత గణనీయంగా అమ్మకాలు పెరిగాయి. దేశీయ అమ్మకాలు 6.9 శాతం పెరగ్గా.. ఎగుమతులు రికార్డు స్థాయిలో 133.7 శాతానికి దూసుకెళ్లాయి. తేలికపాటి, మధ్యస్థ డ్యూటీ ట్రక్, బస్సుల విభాగాల్లో డిమాండ్ పెరుగుతూనే ఉంది. అక్టోబర్ పనితీరు వాణిజ్య వాహన పరిశ్రమ కోలుకోవడానికి నిదర్శనమని నివేదిక పేర్కొంది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులు, పెరిగిన సరుకు రవాణా, సెలవులకు కాలానుగుణ డిమాండ్ ఈ రంగాన్ని ఉత్తేజ పరిచాయని నివేదిక తెలిపింది. రాబోయే నెలల్లో కూడా ఇదే ఊపు కొనసాగే అవకాశం ఉందని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# చైన్‌స్నాచింగ్ గ్యాంగుల కొత్త పన్నాగం



డెస్క్ : తెలుగు రాష్ట్రాల్లో చైన్‌స్నాచింగ్ కేసులు నూతన రూపంలో పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు మోటార్‌సైకిళ్లపై దొంగలు వచ్చి ఘటనలకు పాల్పడితే, ఇప్పుడు ఎలక్ట్రిక్ బైక్స్‌ను వినియోగించడం ప్రారంభించారు. శబ్దం రాకపోవడం, నెంబర్‌ప్లేట్లు మార్చడం, సీసీటీవీలో గుర్తుపట్టలేనంత వేగంగా వెళ్లిపోవడం వలన పోలీసులు కూడా ట్రేస్ చేయడం కష్టమవుతోంది. విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం లాంటి నగరాల్లో గత మూడువారాల్లో జరిగిన చైన్‌స్నాచింగ్ కేసుల్లో ఇదే విధానం కనిపించింది. ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ ధరించి ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా ఇ–బైక్‌పై వచ్చి గొలుసు లాక్కెళ్లి, సన్నగా ఉన్న వీధుల్లోకి మలుపు తీసుకుని అదృశ్యమవుతున్నారు. ఈ గ్యాంగులు ఒక రాత్రిలోనే పలు ప్రాంతాల్లో దాడులు చేయడం కూడా పోలీసులు వెల్లడించారు. ఇ–బైక్స్ ద్వారా ట్రాక్ చేయడం కష్టం కావడం, ఇంధనం అవసరం లేకపోవడం, లోపలి వీధుల్లో వేగంగా సంచరించడం వీటిని నేరాలకు అనుకూల సాధనంగా మార్చింది. అంతేకాక, ఈ బైక్స్‌ను గంటల వారీకి రెంట్‌పై తీసుకోవడం వల్ల అసలు యూజర్‌ను గుర్తించడంలో పోలీసులు ఇబ్బంది పడుతున్నారు. పోలీసులు నగరాల్లో వేగ పర్యవేక్షణ, మొబైల్ పట్రోలింగ్, సివిల్ డ్రెస్సులో పహారా వంటి చర్యలు చేపడుతున్నారు. రాత్రివేళల్లో ఆభరణాలతో బయటకు రావడం తగ్గించాలని, వీలైతే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదా రద్దీ ప్రాంతాల్లోనే ప్రయాణించాలనీ సూచించారు. సంఘటన వెంటనే ఫిర్యాదు చేస్తే, సీసీటీవీ రూట్ మ్యాప్ అనుసరించి నేరగాళ్లను పట్టుకోవడం సులభమవుతుందని అన్నారు.

ఇలాంటి సంఘటనల్లో సత్ఫలితాలు సాధించడానికి నగరాల సీసీటీవీ నెట్‌వర్క్, కమాండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరును మరింత బలోపేతం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రెంటల్ ఇ–బైక్స్ కంపెనీలు కస్టమర్ రిజిస్ట్రేషన్, విధానాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చైన్‌స్నాచింగ్ ఒక చిన్న నేరం కాదు. బాధితుల్లో మానసిక భయం, శారీరక గాయాలు, జీవితాంతం మానసిక దెబ్బ వంటి ప్రభావాలు ఉంటాయి. క్రైమ్ రూపం మారుతున్న క్రమంలో, పోలీసుల వ్యూహాలకూ, ప్రజల అప్రమత్తతకూ మార్పు తప్పనిసరి. నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగిస్తే, చట్టం మరింత ముందుండాలి.

# కృష్ణా నదిపై హై లెవల్ వంతెనతో దీవుల అనుసంధానం

**వేద న్యూస్ డెస్క్:**



కృష్ణా నదిపై నిర్మించనున్న హై లెవల్ వంతెన ద్వారా ఎదురుమొండి దీవుల్లో నివసించే ప్రజలకు రాకపోకలలో ఏర్పడుతున్న తీవ్ర సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవనిగడ్డ నియోజకవర్గంలోని తుపాను ప్రభావిత ప్రాంతాలు, పంట నష్టం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి తదితర అంశాలను విశ్లేషించారు. సమావేశంలో పాల్గొన్న మాచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. మోతా తుపాను కారణంగా తీర ప్రాంత గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని, పంట నష్టం అంచనాలు వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరుగాలి అని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోనే 60 వేలకు పైగా సీసీ ఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్లు అధికారులు తెలిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, నమోదు కాని కౌలు రైతులను కూడా గుర్తించి సహాయం అందించాలన్నారు.

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, అవనిగడ్డ పరిధిలో కాలువలను సముద్రంతో అనుసంధానించే అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు పనులు చేయకపోవడం వల్ల నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లో ప్రతి ఏడాది వేల ఎకరాలు ముంపుకు గురయ్యాయన్నారు. నిర్వహణ లోపంతో ఇవి పనిచేయకుండా ఉండిపోయాయనీ, ఇప్పుడు పునర్నిర్మాణానికి రూ.50 కోట్లు అవసరమవుతున్నాయన్నారు. మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్‌లను పునర్నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. జాతీయ విపత్తు నిర్వహణ నిధుల నుంచి ఆర్థిక సహాయం పొందేలా కేంద్రాన్ని సంప్రదిస్తామని తెలిపారు.

**– ఎదురుమొండి.. ఏటిమొగ వంతెనకు హామీ**

ఎదురుమొండి దీవుల్లో నివసిస్తున్న 20 వేల మంది ప్రజల సంవత్సరాల నాటి డిమాండ్ అయిన ఏటిమొగ%–%ఎదురుమొండి హై లెవల్ వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతుందని పవన్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయని, అయితే అలైన్‌మెంట్ మార్పుల కారణంగా వ్యయం మరో రూ.60 కోట్లు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర నిధులతో పాటు సాస్కి పథకం ద్వారా కూడా నిధులు సమకూర్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**– రహదారులు–అటవీ అనుమతులపై దిశానిర్దేశం**

ఎదురుమొండి%–%గొల్లమంద రహదారి నిర్మాణానికి రూ.13.88 కోట్లు మంజూరై, టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. అయితే అటవీ భూభాగం కారణంగా నిలిచిపోయిన అనుమతులను త్వరితగతిన పరిష్కరించేందుకు అటవీ శాఖ, కలెక్టర్ కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేసి ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలని ఆదేశించారు. హంసలదీవిలో సాగర సంగమం దర్శనానికి వెళ్లే భక్తులపై వసూలు చేస్తున్న అటవీ శాఖ రుసుమును పునర్విభజించాలని సూచించారు. “భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అటవీ శాఖ ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించాలి” అని తెలిపారు.

సమీక్షలో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, నీటిపారుదల, అటవీ, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వేద న్యూస్

గురువారం నవంబర్ 06, 2025

# చేప పిల్లలను విడుదల చేసిన ప్రభుత్వ విప్



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో తోటపల్లి ప్రాజెక్టు జిల్లా మత్స్యశాఖ అధికారి టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం భద్రగిరి (దుమ్మంగి) మత్స్య క్షేత్రం నుండి తోటపల్లి రిజర్వాయర్ లో పది లక్షల చేప పిల్లలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిచేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన మత్య శాఖను, మత్స్యకారుల సంక్షేమాన్ని చంద్రబాబునాయుడు నేతృత్యంలోని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తోటపల్లి లైసెన్సింగ్ రిజర్వాయర్ నందు ఫింగర్ లింగ్ సైజ్ చేప పిల్లలను విడుదల చేయడం వలన తోటపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు వలన ప్రభావితమైన సుమారు 200 కుటుంబాలకు జీవనోపాధి కలుగును. తోటపల్లి రిజర్వాయర్ ను లీజుకు ఇవ్వకుండా లైసెన్సింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం వలన మత్స్యకారులకు అతి తక్కువ లైసెన్స్ ఫీజుతో రిజర్వాయర్ నందు చేపలు పట్టుకునే హక్కును కల్పించబడును. తద్వారా వారి జీవన ఉపాధిని మెరుగుపరుచు కోవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాయణ స్వామి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు, రాష్ట్ర నాటక అకాడమీ బోర్డు డైరెక్టర్ అంబటి రాంబాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మరడన తవిటి నాయుడు, ఎంపీపీ ఉరిటి రామారావు, మఠ్రాపు పురుషోత్తమ నాయుడు, ఎం సింహాచలం, ఎం.బి.విజయ అంకుశం, పూర్ణచంద్రరావు, జనసేన మండల కన్వీనర్ బోను శివ, ఐటిడిఏ ఏపీవో పి మురళీధర్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు చాందిని, శ్రీదేవి, గ్రామ మత్స్య సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

## - రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**




జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని బీఆర్ఎస్ ఆరోపించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బహిరంగంగా ఉల్లంఘించిన రేవంత్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుల బృందం బుధవారం రిటర్నింగ్ అధికారిని కలిసి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఎన్నికల వేళ ప్రత్యర్థి నేతలపై వ్యక్తిత్వ దూషణకు దిగడం, ప్రజల్లో ద్వేషం, ఉద్రిక్తత, పక్షపాత భావోద్వేగాలను రేపేలా మాట్లాడటం ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఉప ఎన్నికల స్వచ్ఛత, నిష్పక్షపాతత దెబ్బతినకుండా రేవంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పార్టీ జెనరల్ సెక్రటరీ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీను తదితరులు ఉన్నారు. బీఆర్ఎస్ వర్గాలు రేవంత్ వ్యాఖ్యలపై ఎన్సీఈ (ఎలక్షన్ కమిషన్) కూడా దృష్టి సారించాలని కోరాయి.

# సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారిగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డిని సన్మానించి అభినందనలు అందజేశారు. నూతన పదవిలో ప్రజా సమస్యల పరిష్కారం, పాలనలో పారదర్శకత, అభివృద్ధి కార్య క్రమాల అమలులో సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రగతిలో ముఖ్య సలహాదారు హోదా మరింత ప్రభావవంతంగా ఉండేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు నేతలు, అధికార ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే నాయిని

**వేద న్యూస్, హైదరాబాద్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బుధవారం బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి నవీన్ యాదవ్ ని ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీకి జనసేన పూర్తి మద్దతు

**వేద న్యూస్, హైదరాబాద్ :**



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీకి తమ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తున్నట్లు జనసేన ప్రకటించింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు బీజేపీ అభ్యర్థి విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. సమస్యల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుంది బీజేపీయేనని, అవినీతి రహిత పార్టీగా బీజేపీ ప్రజల్లో నమ్మకం పొందిందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గెలుపుకు జనసేన శక్తివంతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రకటనతో హైదరాబాదు రాజకీయ సమీకరణాల్లో మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తున్నాయి. జూబ్లిహిల్స్‌లో బీజేపీ, జనసేన కూటమి ప్రచార వేడి పెంచే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# గిరిజన హక్కులను పగడ్బందీగా అమలు చేయాలి

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**



గుమ్మలక్ష్మీపురం మండలం షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజన హక్కులన్నీ పగడ్బందీగా అమలు చేయాలని ఆదివాసి భారత్ మహాసభ (ఏ బీ ఎమ్) జిల్లా కన్వీనర్ బిడ్డకి రమణ మూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిడ్డకి రమణ మూర్తి మాట్లాడుతూ ఎల్విని పేట సెంటర్లో ఆదివాసీ భారత మహాసభ (ఏ బీ ఎమ్) ఆధ్వర్యంలో గిరిజనులతో నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని గిరిజన చట్టాలు పగడ్బందీగా అమలు అయ్యేంత వరకు, షెడ్యూల్డ్ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ చేస్తున్న అరాచకాలను అరికట్టేంతవరకు కూడా ఆదివాసి భారత్ మహాసభ తరఫున ఉద్యమిస్తామని అన్నారు. నిరాహార దీక్షతో ప్రారంభించిన ఈ ఉద్యమం రానున్న రోజుల్లో గిరిజన ప్రజానీకమును చైతన్యపరిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకునే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. హక్కులు సాధించుకునే విధంగా సంఘం తరఫున ప్రయత్నం చేస్తామని అన్నారు. షెడ్యూల్లో ప్రాంతంలో గిరిజన హక్కులకు భంగం కలిగించే విధానాలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుమ్మలక్ష్మీపురం మండలం షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ, గిరిజన భూములు గిరిజనులకే చెందాలని నిబంధనలు ఉన్నప్పటికీ, కొంతమంది నాన్ ట్రైబల్స్ నిబంధనలను అధిగమించి అక్రమంగా పక్కా ఇల్లులు నిర్మించడం, గిరిజన యువతకే ఉపాధి కల్పించే దుకాణాల సముదాయ స్థానములో అక్రమంగా పట్టాలు సృష్టించి షాపులు నిర్మించుకొని వ్యాపారాలు చేస్తుండటం చూస్తుంటే గిరిజన హక్కులను కాలరాయిడమేనని అన్నారు. నిరాహార దీక్షకు మద్దతుగా సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న మద్దతు తెలుపుతూ మాట్లాడడం జరిగింది. కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు కూడబలుక్కొని గిరిజన హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం షెడ్యూల్డ్ ప్రాంతం అయినప్పటికీ అమాయక గిరిజనుల పైన నాన్ ట్రైబల్స్ కొంతమంది పెద్దరికం చేస్తూ వాళ్లకున్న హక్కుల పైన, వాళ్లకున్న భూములు పైన పెత్తనం చేస్తూ దోపిడి చేస్తున్నారని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజన భూములు గిరిజనులకే చెందాలని చట్టం చెపుతున్నప్పటికీ షెడ్యూల్డ్ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ కి స్థలాలపై పట్టాలు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. దీనిపైన పార్టీ తరఫున హైకోర్టుకు వెళతామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ఒకనాడు గిరిజన ఉద్యమం జరిగిందని ఆ ఉద్యమం ఫలితంగానే అనేక చట్టాలు సాధించుకున్నారని తద్వారా ఐ టీ డి ఏ, జీసీసీలు, సంక్షేమ హాస్టల్లు, చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పోరాట ఫలితమేనని అన్నారు. అనేకమంది పోరాటం చేసి సాధించిన ఫలితాలు నేడు అన్యాయంగా కాలు రాస్తున్నారని అన్నారు. గిరిజన యువత ఈ విషయాలన్నీ తెలుసుకొని ఉన్న హక్కులన్నీ కాపాడు కోవడానికి నడుం బిగించి ముందుకు రావాల్సిందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రమణ మూర్తి, పత్రిక మోహన్ రావు ,పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చేందుకు గుంపుగా కదిలిన రైతులు

## - స్వచ్ఛందంగా గుంతలు పూడ్చిన రైతులు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



ఎవరో వస్తారు ఏమో చేస్తారు అని ఎదురు చూడకుండా తాము నిత్యం ప్రయాణం చేసే రహదారి కారణంగా గుంతల మయం గామారడంతో గుంతలు పూడ్చడంకోసం గుంపుగా ముందుకు వచ్చారు మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామ రైతులు. గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతారాం రెడ్డి నేతృత్వంలో గుంపుగా ఏర్పడిన రైతులు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చి వేసి తమకు తామే సాటి అని చాటి చెప్పారు. వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ కట్టపై నుండి వేములపల్లి మండలం ఎన్ ఎస్ పి క్యాంపు-దుర్గనగర్, తిమ్మా రెడ్డిగూడెం, తో పాటు మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం, తోపుచర్ల, సిత్యతండా, పుచ్చకాయల గూడెం, గణపతివారిగూడెం, దేవతలబావిగూడెం,బొమ్మకల్లు, భీమనపల్లి, కల్వపాలెం, పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగా మోత్కూర్, చిన్నగూడెం, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వివిధ పనుల కోసం మిర్యాలగూడ పట్టణానికి రావడానికి రావడానికి దగ్గరగా ఉన్నటువంటి నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి నుండి ఎల్-14 ఎత్తిపోతల పథకం ముందు నుండి వచ్చి పోతుంటారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై అద్దంకి-నార్కట్ పల్లి జాతీయ రహదారి నుంచి ఎల్ 14 ఎత్తిపోతల పథకం వరకుభారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి రైతులకు తీవ్ర అసౌకర్యంగా తయారైంది. అధ్వాన స్థితిలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై రహదారిని చూసి చలించిన ఇస్కబావిగుడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతారాం రెడ్డి గ్రామానికి చెందిన రైతులను సమీకరించి స్వంత ఖర్చులతో ట్రాక్టర్ లతో మట్టిని తెచ్చి గుంటలలోపోసి డోజర్ తో చదును చేయించి గుంతలమైన రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇస్కబావిగూడెం గ్రామ రైతుల ఐక్యమత్యాన్ని సేవాణిరతిని వేములపల్లి తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఎల్-14 లిఫ్ట్ చైర్మన్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి తోపాటు పలువురు అభినందించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

**వేద న్యూస్, హైదరాబాద్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మెజెస్టిక్ గార్డెన్ లో మహిళా సంఘాలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు వడ్డీలేని రుణాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వం లో పొదుపు సంఘాలకు పావలా వడ్డీ ని అందించామన్నారు . ఎర్రగడ్డ డివిజన్ లో 230 కి పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు ఉన్నాయన్నారు . అందులో గత ప్రభుత్వం లో 50 సంఘాలకు పైగా మనుగడ కోల్పోయాయన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లను నిర్వీర్యం చేశారన్నారు.

కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు పెద్దఎత్తున ప్రోత్సహం అందిస్తున్నామన్నారు . ప్రభుత్వ ప్రోత్సహం వల్ల కొత్తగా మరో 50 పైగా గ్రూప్ లు ఏర్పడ్డాయన్నారు. మహిళా సమాఖ్య ద్వారా రాష్ట్రము లో సంగారెడ్డి జిల్లా కేంద్రం లో తోలి పెట్రోల్ పంప్ ను ఏర్పాటు చేశామన్నారు. హాస్పిటల్ లలో , ప్రభుత్వ కార్యాలయాల కాంటీన్ లను మహిళా సమాఖ్యలకు కేటాహించి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. ఈ సమావేశం లో బిఆర్ ఎస్ పార్టీ ఎర్రగడ్డ మొదటి వార్డ్ అధ్యక్షులు రాము యాదవ్ మంత్రులు దామోదర్ రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు సమక్షం లో 100 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు మధుసూధన్ రెడ్డి , కార్పొరేటర్ విజయ రెడ్డి , డైరీ డవలప్ మెంట్ ఛైర్మన్ అమిత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , పీసీసీ డాక్టర్స్ సెల్ ఛైర్మన్ డా రాజీవ్ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రతిష్ఠను చాటిన మంత్రి సీతక్క

వివరించారు. ఆదివాసీ బాలికగా ప్రారంభమైన తన జీవితం, ప్రజాసేవకురాలిగా చేసిన పోరాటాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు, కరోనా సమయంలో ప్రజలకు అందించిన సాయంపై ఆమె మాట్లాడారు. సవాళ్లను జయిస్తూ, ప్రజల కోసం నాయకత్వం వహించే శక్తి మహిళల్లో అపారం ఉందని ఆమె పేర్కొన్నారు. సీతక్క తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను ఇచ్చారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామీణాభివృద్ధి చర్యలు, సంక్షేమ పథకాల ప్రభావం, గ్రామీణ మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపు వంటి అంశాలను ప్రపంచ వేదికపై ఆమె వివరించారు. తెలంగాణ "ప్రజల ప్రభుత్వం"గా, సామాజిక న్యాయం మరియు సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు సీతక్క ప్రసంగాన్ని ప్రశంసిస్తూ, మహిళా నేతృత్వం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పరిపాలనలో తెలంగాణ మోడల్ ప్రేరణాత్మకమని అభిప్రాయపడ్డారు.




# పునర్విభజనపై కీలక చర్చలు

**వేద న్యూస్, అమరావతి :**

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేయడానికి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత పాల్గొని అధికారులు, సహచర మంత్రులతో కలిసి పలు అంశాలపై లోతుగా చర్చించారు. కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాలు గ్రామాల పేర్ల మార్పులు, చేర్పులు వంటి అత్యంత కీలక అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, జిల్లాల పునర్వి భజన ప్రజల సౌలభ్యం, పరిపాలనా సమర్థత, సేవల పారదర్శకత్వం దృష్టిలో పెట్టుకొని జరగాలని అభిప్రాయ పడ్డారు. కొత్త జిల్లాల రూపకల్పనలో భౌగోళిక అంశాలు, జనసాంద్రత, వనరుల పంపిణీ, రవాణా సౌకర్యాలు, చరిత్ర సాంస్కృతిక భావనలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ప్రజల రోజువారీ జీవన విధానాన్ని ప్రభావితం చేసే అంశమని, అందువల్ల అత్యంత జాగ్రత్తగా, అధ్యయనంతో వ్యవ హరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులు సత్య అనగాని, నాదెండ్ల మనోహర్, బీసీ జనార్ధన రెడ్డి, రామా నాయుడు పాల్గొన్నారు. అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ, ఫీల్డ్ స్టడీ, ప్రతిపాదిత కొత్త జిల్లాల మ్యాప్, వనరుల పునర్విభజన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిసింది. పలు జిల్లాల్లో ప్రజాభిప్రాయ కార్య క్రమాలు నిర్వహించి, వాటి ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకునేందుకు సూచనలు వచ్చినట్టు తెలుస్తోంది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల పరిపాలనా పారదర్శకత పెరగడం, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమీపంగా అందుబాటులో రావడం, అభివృద్ధి ప్రణాళికలు వేగవంతం కావడం వంటి ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే పేర్ల మార్పులు, చేర్పుల విషయాల్లో స్థానిక ప్రజాభి ప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణించాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.



# అపర భద్రాద్రిలో కార్తీక పౌర్ణమి శోభ

**వేద న్యూస్, ఇల్లందకుంట:**



శివుడు, విష్ణువుకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి నాడు దీపాలను వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని అపరభద్రాద్రి ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పేర్కొన్నారు. ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి అందరి ఇంటి లోగిళ్లలో వెలుగులు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన స్వామి వారి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేసిన అనంతరం భక్తులకు పులిహొర, లడ్డు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్త రామ్ రెడ్డి, ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరుస చోరీలు చేసిన నిందితుడి అరెస్ట్




**వేద న్యూస్, జమ్మికుంట:**

సులువైన మార్గంలో డబ్బులు సంపాదించాలని వరుస దొంగతనాలు చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్టు హుజూరాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు. జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం మీడియా సమావేశంలో నిందితుడి వివరాలను హుజూరాబాద్ ఏసీపీ, జమ్మికుంట టౌన్ సీఐ ఎస్. రామకృష్ణ, ఎస్ఐ వెల్లడించారు. బుధవారం ఉదయం జమ్మికుంట టౌన్ సీఐ 8 గంటల ప్రాంతంలో తన సిబ్బందితో కలిసి మోతుకులగూడెం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఆటో నంబర్ టీజీ25 టీ 0229లోని వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా, దాంతో ఆ ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగంలో కట్టి ఉండగా, దానిపై అనుమానం రావడంతో, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, అతడు సోమ సారయ్య హౌసింగ్ బోర్డు కాలనీ జమ్మికుంట నివాసి అని గుర్తించారు. అతని వద్ద లభించిన వస్తువులు గతంలో జరిగిన దొంగత నాలకు సంబంధించినవేనని ఒప్పుకున్నట్టు పోలీసులు తెలిపారు. గతంలో 15 ఏండ్లు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన సదరు నిందితుడు, జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి, అలా దొంగతనాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. తన ఆటోలో గడ్డపారను ఎల్లప్పుడూ ఉంచుకొని, రాత్రి సమయాల్లో షాపులను లక్ష్యంగా తీసుకొని దొంగతనాలు చేసినట్టు వెల్లడించారు. ధర్మారంలో ఓ ఇంటిలో, జమ్మికుంట పట్టణంలోని కల్యాణ్ జ్యువెల్లర్స్‌లో, కొండూరి కాంప్లెక్స్‌లోని ఓ కిరాణ దుకాణంలో అదేరోజు ఇల్లందకుంట మండలం రాచపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో, ఎస్ఎల్ఎస్ జువెల్లరీ వర్క్స్ కొండూరు కాంప్లెక్స్ లో గతంలో దొంగతనాలు చేసినట్టు చెప్పారు. నిందితుడి వద్ద నుంచి 1.535 కిలో గ్రాముల వెండి వస్తువులు, 5 గ్రాముల బంగారు ముక్కు పుడకలు రూ.38,500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

**వేద న్యూస్, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మెజెస్టిక్ గార్డెన్ లో మహిళా సంఘాలు , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తున్నా మన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు వడ్డీలేని రుణాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వం లో పొదుపు సంఘాలకు పావలా వడ్డీ ని అందించామన్నారు . ఎర్రగడ్డ డివిజన్ లో 230 కి పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు ఉన్నాయన్నారు . అందులో గత ప్రభుత్వం లో 50 సంఘాలకు పైగా మనుగడ కోల్పోయాయన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అద్వ ర్యంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు పెద్దఎత్తున ప్రోత్సహం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రోత్సహం వల్ల కొత్తగా మరో 50 పైగా గ్రూప్ లు ఏర్ప డ్డాయన్నారు. మహిళా సమాఖ్య ద్వారా రాష్ట్రము లో సంగారెడ్డి జిల్లా కేంద్రం లో తోలి పెట్రోల్ పంప్ ను ఏర్పాటు చేశామన్నారు. హాస్పిటల్ లలో, ప్రభుత్వ కార్యాలయాల కాంటీన్ లను మహిళా సమాఖ్యలకు కేటాహించి మహిళా సాధి కారతకు కృషి చేస్తున్నా మన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. ఈ సమావేశం లో బిఆర్ ఎస్ పార్టీ ఎర్రగడ్డ మొదటి వార్డ్ అధ్యక్షులు రాము యాదవ్ మంత్రులు దామోదర్ రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు సమక్షం లో 100 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు మధుసూధన్ రెడ్డి, కార్పొరేటర్ విజయ రెడ్డి, డైరీ డవలప్ మెంట్ ఛైర్మన్ అమిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, పీసీసీ డాక్టర్స్ సెల్ ఛైర్మన్ డా రాజీవ్ లు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ కు అభినందనలు తెలిపిన సీఎం

**వేద న్యూస్, అమరావతి :**

కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టర్ ఆఫ్ లాస్ బహుమతి అందుకున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. న్యాయం, చట్ట పరిరక్షణ, ప్రజాసేవ రంగాల్లో నజీర్ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. గవర్నర్ నజీర్ న్యాయరంగంలో చూపిన సమర్థత, న్యాయ తత్వాన్ని నిలబెట్టిన తీరు దేశానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు. న్యాయవ్యవస్థకు మార్గదర్శకంగా నిలిచిన తీర్పులతో పాటు, గవర్నర్ పదవిలో రాజ్యాంగ విలువలను కాపాడడంలో ఆయన చూపుతున్న కట్టుబాటు ఈ గౌరవానికి కారణమని పేర్కొన్నారు. దేశ న్యాయరంగానికి సేవలు అందించిన వ్యక్తిత్వానికి ఈ గౌరవ డాక్టరేట్ మరింత ప్రతిష్ఠను తీసుకొస్తోందని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.



# కొంగొత్త 'కొదమ సింహం'

## – రీరిలీజ్‌కు రెడీ

**వేద న్యూస్, డెస్క్:**

మెగా అభిమానులకు మరో బిగ్ సర్ ప్రైజ్..అండోయ్! నవంబర్ నెల చిరు మేనియాతో ఊగబోతోంది. ఆయన కెరీర్ లో చెప్పుకోదగ్గ విజయాన్ని అందుకున్న 'కొదమ సింహం' రీ–రిలీజ్ కు రెడీ అవుతోంది.టాలీవుడ్ లో ప్రస్తుతం రీ–రిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. ముఖ్యంగా పాత బ్లాక్ బస్టర్ చిత్రాలను మళ్లీ తెరపైకి తీసుకొచ్చి, 4కె రీమాస్టరింగ్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతున్నారు మేకర్స్. ఇప్పటికే నైంటీస్ లోని పలు హిట్ మూవీస్ ఈ బాటపట్టగా.. తాజాగా ఈ కోవలోనే మెగాస్టార్ చిరంజీవి నటించిన 'కొదమసింహం' రాబోతోంది. 1990లలో వచ్చిన ఈ సినిమాలో చిరంజీవి కౌబోయ్ గా నటించాడు.'కొదమ సింహం' సినిమాకి చిరు కెరీర్ లో ప్రత్యేక స్థానముంది. ఆయన కెరీర్ లో ఇది ఒక్కటే కౌబాయ్ థీమ్‌తో వచ్చిన చిత్రం ఇది. బ్రిటిష్ ఆర్కాట్ రాజ్య నేపథ్యంలో సాగే ఈ కథ, సాహసం, హాస్యం, యాక్షన్ మేళవింపుగా వచ్చి అప్పటి ప్రేక్షకులను ఆకట్టుకుంది. 1990 ఆగస్టు 9న విడుదలైన ఈ సినిమా, అదే సమయంలో 'జగదేకవీరుడు అతిలోకసుందరి' హవా నడుస్తున్నప్పటికీ, మంచి వసూళ్లను సాధించుకుంది. ఇప్పుడు మళ్లీ విడుదలకు రెడీ అవుతోంది.నవంబర్ 21న 'కొదమ సింహం' 4 కె రిజల్యూషన్, 5.1 సరౌండ్ సౌండ్‌తో క్లియర్ ప్రింట్ తో థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా విశేషాల సంగతికి వస్తే.. రమా ఫిల్మ్స్ బ్యానర్‌పై కైకాల నాగేశ్వరరావు నిర్మించగా, కైకాల సత్యనారాయణ సమర్పించారు. కథను విజయేంద్ర ప్రసాద్, శివశక్తి దత్తా అందించగా, పరుచూరి బ్రదర్స్ స్క్రీన్‌ప్లే, సత్యానంద్ సంభాషణలు రాశారు. రాజ్ – కోటి స్వరపరచిన సంగీతం సినిమాకు జీవం పోసింది. మోహన్ బాబు పోషించిన




'సుడిగాలి' అనే కామెడీ విలన్ పాత్ర ఈరోజుకీ గుర్తుండి పోతుంది. చిరంజీవితో పాటు రాధ, సోనమ్, వాణీ విశ్వనాథ్ నాయికలుగా నటించారు. ఆ కాలంలో రూ. 4 కోట్లతో నిర్మితమైన ఈ చిత్రం, రూ. 6 కోట్లకుపైగా వసూళ్లు సాధించి విజయవంతమైంది. 22 కేంద్రాల్లో 100 రోజులు దాటి ఆడింది. హిందీలో 'మై హూ ఖిలాడియోంకా ఖిలాడి'గా, ఇంగ్లీష్‌లో 'హంటర్స్ ఆఫ్ ది ఇండియన్ ట్రెజర్'గా డబ్ చేయబడి, చిరంజీవి చిత్రాల్లో ఇంగ్లీష్ లో డబ్బింగ్ అయిన ఏకైక సినిమాగా రికార్డు సృష్టించింది. అలాంటి మూవీ రీ–రిలీజ్ కు రెడీ అవుతుండటంతో మెగా ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు.

# 'డ్రాగన్' తారక్!

## – గుబురు గడ్డం మీసాలతో..



**వేద న్యూస్, డెస్క్:**

అభిమానుల అభిరుచులకు అనుగుణంగా ప్రతి సినిమాకి మేకోవర్ మార్చుకుంటూ జూనియర్ ఎన్టీఆర్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఇప్పటికే వార్ 2 కోసం ప్రత్యేక లుక్‌లో కనిపించిన తారక్.. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో రాబోతున్న డ్రాగన్ ప్రాజెక్ట్ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. ఈ సినిమాలో తారక్ ఎవరు ఉహించని లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ స్టైలిష్ క్రాఫ్, గడ్డం, గాగుల్స్ తో బ్లూ జీన్స్ ట్రౌజర్ వేసుకుని ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా కెమెరాకు ఫోజులిచ్చాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రశాంత్ నీల్ డ్రాగన్ ప్రాజెక్ట్ కోసమే తారక్ ఇంత కష్టపడుతున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# బ్యాంక్ హాలిడేస్

## – నవంబరులో 12 రోజులు సెలవులు

**వేద న్యూస్, డెస్క్:**




బ్యాంకులకు నవంబర్ నెలలో 12 రోజులు హాలిడేస్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులు తమ లావాదేవీల నిమిత్తం ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందుగానే ప్లాన్ చేసుకుంటే బెటర్. సెలవుల వివరాల్లోకెళితే.. నవంబర్? 1 కర్ణాటక రాజ్యోత్సవ సందర్భంగా కర్ణాటకలో, ఇగాస్?–బగ్వాల్ సందర్భంగా ఉత్తరా ఖండ్ ?లోని బ్యాంకులకు నవంబర్ 1న సెలవు. నవంబర్? 2 ఆదివారం. ఇక నవంబర్? 5 బుధవారం గురునానక్ జయంతి, కార్తిక పూర్ణిమ సందర్భంగా చాలా రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని బ్యాంకులకు సెలవు. నవంబర్? 7న వంగల పండుగ సందర్భంగా మేఘాలయలో బ్యాంకులకు నవంబర్ 7న సెలవు. నవంబర్? 8న కనకదాస జయంతి, రెండో శనివారం సందర్భంగా కర్ణాటక సహా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. నవంబర్? 9 ఆదివారం. నవంబర్? 11న లహాబ్? డ్యూచెన్ సందర్భంగా సిక్కింలోని బ్యాంకులకు హాలీ డే. నవంబర్? 16 ఆదివారం సెలవు. నవంబర్? 22 నాలుగో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. నవంబర్? 23 ఆదివారం సెలవు. నవంబర్? 25న గురు తేజ్? బహదూర్? జీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా పంజాబ్?, హరియాణా, చండీగఢ్?లలో బ్యాంకులకు సెలవు. నవంబర్? 30న ఆదివారం సెలవు. బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ, ఇంటర్నెట్ బ్యాంకింగ్?, మొబైల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయి. అలాగే యూపీఐ, ఏటీఎం సేవలు కూడా ఎప్పటిలానే నడుస్తాయి. సో.. బ్యాంకు?లకు వెళ్లకుండానే మీ ఆర్థిక లావాదేవీలను పూర్తి చేసుకోవచ్చు.

# నవసారథి డీకే..!

## – టోర్నీలో 12 జట్ల పార్టిసిపేషన్

**వేద న్యూస్, డెస్క్:**

చైనాలోని మోంగ్ కాక్ వేదికగా నవంబర్ 6 నుంచి హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ పొట్టి టోర్నీలో టీమిండియాకు మాజీ స్టార్ క్రికెటర్ దినేశ్ కార్తీక్ నాయకత్వం వహించనున్నాడు. ఈ క్రమంలో తాజాగా భారత్ తమ జట్టును ప్రకటించింది.ఆరు ఓవర్లే..దినేశ్ కార్తీక్‌తో పాటు వెటరన్ ప్లేయర్లు రాబిన్ ఊతప్ప, స్టువర్ట్ బిన్నీ, అభిమన్యు మిథున్, భరత్ చిప్లి, షాబాజ్ నదీమ్‌లు ఈ హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో భాగం కానున్నారు. వీరితో పాటు దేశీ వెటరన్ క్రికెటర్ ప్రియాంక పాంచల్ కూడా పాల్గొననున్నారు. కాగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన ఈ హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో.. ఒక్కో టీమ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఆరు ఓవర్ల పాటు ఆట సాగుతుంది. ఇక ఈ పొట్టి టోర్నీలో టీమిండియా 2005లో టైటిల్ గెలిచింది. మరో రెండు సార్లు రన్నరప్‌గా నిలిచింది. అయితే గతేడాది రాబిన్ ఊతప్ప కెప్టెన్సీలో టీమిండియా కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ నేపథ్యంలో దినేశ్ కార్తీక్ కెప్టెన్సీతో ఈ టోర్నీకి ప్రాధాన్యత .

12 జట్లు..

హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. భారత్, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, నేపాల్, ఇంగ్లండ్, యూఏఈ, కువైట్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్(చైనా), ఈ టోర్నీలో భాగం కానున్నాయి. పూల్ ఏ నుంచి సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, నేపాల్.. పూల్ బి నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, యూఏఈ, పూల్ సి నుంచి భారత్, పాకిస్తాన్, కువైట్.. పూల్ డీ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ తలపడనున్నాయి.

అరుదైన గౌరవం..



హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించడంపై డీకే మాట్లాడాడు. 'హాంకాంగ్ సిక్సెస్‌లో టీమిండియాకు సారథ్యం వహించనుండటం నిజంగా నాకు దక్కిన అరుదైన గౌరవం. ఈ టోర్నీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది' అని డీకే వెల్లడించాడు. 'అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించడానికి నేను ఎదురు చూస్తున్నా. అభిమానులకు ఆనందం, వినోదం అందించేలా ఫియర్ లెస్ క్రికెట్ ఆడటం మనందరం కలిసి లక్ష్యంగా పెట్టుకుందాం' అని క్రికెట్ హాంకాంగ్ చైనా ఛైర్‌పర్సన్ బుర్జీ ష్రాఫ్ అన్నారు.

# సన్‌రైజర్స్ 'లీడ్స్'! టీంలో ఓ జట్టు పేరు మార్చేసిన కావ్యమారన్

**వేద న్యూస్, డెస్క్:**

ఐపీఎల్ టీంలో భాగమైన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ ఓ జట్టు పేరును సన్‌రైజర్స్ లీడ్స్‌గా మార్చింది. ఈ జట్టు వచ్చే సీజన్‌లో ఇదే పేరుతో బరిలోకి దిగనుంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యజమాని కావ్య మారన్ తన జట్టు పేరును మార్చారు. అయితే, ఆమె మార్చిన జట్టు ఐపీఎల్‌లోని సన్‌రైజర్స్ హైదరాబాద్ కాదండోయ్. ది హండ్రెడ్ లీగ్‌లోని నార్తర్న్ సూపర్‌చార్జర్స్. కావ్య మారన్ ఇప్పుడు ది హండ్రెడ్‌లో ఆడుతున్న తన జట్టు పేరును సన్‌రైజర్స్ లీడ్స్‌గా మార్చారు. 2026లో ప్రారంభమయ్యే ది హండ్రెడ్ సీజన్‌కు ముందు నార్తర్న్ సూపర్‌చార్జర్స్ పేరును మార్చడం గురించి ఇప్పటికే నివేదికలు వచ్చిన సంగతి తెలిసిందే. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ ఇక లేదు..

చెన్నైకి చెందిన సన్ గ్రూప్, ఈ సంవత్సరం ప్రారంభంలో రూ. 1,155 కోట్లకు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌ను కొనుగోలు చేసింది. యార్క్‌షైర్ సూపర్‌చార్జర్స్‌లో తన 51% వాటాను విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈసీబీ 49% వాటాతో పాటు, సన్ గ్రూప్ ఇప్పుడు కంపెనీలో 100% వాటాను కలిగి ఉంది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ అనేది లీడ్స్‌కు చెందిన ఫ్రాంచైజీ, అందుకే దాని కొత్త పేరులో లీడ్స్‌తో పాటు కావ్య మారన్ ట్రేడ్‌మార్క్ సన్‌రైజర్స్ కూడా ఉన్నాయి.కావ్య మారన్ సన్ గ్రూప్ లీడ్స్‌లోని కంపెనీస్ హౌస్‌లో కొత్త పేరుకు సంబంధించి పత్రాలను దాఖలు చేసింది. దీని అర్థం సూపర్‌చార్జర్స్ పేరు ప్రస్తుతానికి నిలిపివేసింది. కావ్య మారన్ జట్టు ఐపీఎల్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఎస్ఏ20లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అని పేరు పెట్టినట్లే, ఈ జట్టుకు సన్‌రైజర్స్ లీడ్స్ అని పేరు పెట్టింది.మారనున్న మరో రెండు జట్ల పేర్లు..



ది హండ్రెడ్‌లో ఆడుతున్న ఎనిమిది జట్లలో.. పేర్లు మార్చిన వాటిలో నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మూడవది. అదేవిధంగా, మాంచెస్టర్ ఒరిజినల్స్ పేరు మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌గా మార్చారు. ఓవల్ ఇన్విన్సిబుల్స్ పేరు ముంబై ఇండియన్స్ లండన్‌గా మార్చనున్నారు.

# 'పెద్ది' అప్‌డేట్ వచ్చేసింది..




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తున్న చిత్రం పెద్ది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. వృద్ధి సినిమాస్ నిర్మిస్తుంది. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకుంది టీమ్. ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఈ 'చికిరి' పదానికి అసలు అర్థం ఎంటో చెప్పాడు బుచ్చిబాబు. ఈ సందర్భంగా ప్రోమోను పంచుకున్నారు. ఈ పాట ఫుల్ లిరికల్ నవంబర్ 07న విడుదల కాబోతుంది.

# 'ఖిలాడి' మరోసారి... వరుస సినిమాలతో రవితేజ

**వేద న్యూస్, డెస్క్:**

రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులకు ఫుల్ మీల్స్ లాంటి పసందైన వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. ఇప్పటికే విడుదలైన 'మాస్ జాతర' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తోన్న చిత్రం ఆర్ టీ76. 'అమిగోస్' ఫేం ఆషికా రంగనాథ్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ఇటీవలే స్పెయిన్‌లో షూటింగ్ కొనసాగుతున్నట్టు తెలియజేస్తూ రవితేజ టీం రిలీజ్ చేసిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్పెయిన్‌లో సాంగ్ షూట్ పూర్తి చేసినట్టు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది రవితేజ టీం. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీలో 'ఖిలాడి' ఫేం డింపుల్ హయతి కూడా నటిస్తోంది. లొకేషన్‌లో రవితేజతో దిగిన సెల్ఫీని షేర్ చేస్తూ.. చార్ట్ బస్టర్ అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఈ విషయాన్ని షేర్ చేసింది డింపుల్ హయతి. ఈ సాంగ్ షూట్ హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ ప్రాజెక్టు 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

